RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 19 Issue No. 2 (1) Monthly February (1) 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-



## ఆచార్య ఎండ్లూరి సుధాకర్

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | ముదిగంటి సుజాతారెడ్డి కథలలో మానవీయ విలువలు... | - చింతరెడ్డి భాస్కర్‌రెడ్డి | 6 |
| 2. | పోతన 'భాగవతం' - భక్తితత్త్వం | - దేవులపల్లి సాయికృష్ణ | 10 |
| 3. | పిల్లల కథలు - ప్రయోజనాలు | - డా॥. గెంజి అరుణ | 20 |
| 4. | సినారె సాహిత్యం - మానవీయ దృష్టికోణం | - డా॥. జరుపుల రమేష్ | 23 |
| 5. | అన్ని రంగాలలోను లింగ వివక్షత | - డా॥. ఇ. కోన ప్రభ & - డా॥. కె. హైమావతి | 31 |
| 6. | కథానిక లక్షణాల ఛట్రంలో 'సావుకూడు' కథానిక - ఒక విశ్లేషణ | - డా॥. కొయ్యా శ్రీనివాసులు | 37 |
| 7. | తెలుగు నిఘంటువుల్లో భావార్థక నామరూపాల పరిశీలన | - యం. ప్రసాద్ నాయక్ | 42 |
| 8. | ఐన్‌స్టీన్ - భారతీయ తాత్త్వికత | - డా॥. మంచికంటి శేషుకుమార్ | 46 |
| 9. | పోతులూరి వీరబ్రహ్మం కవిత్వం - విశ్వదార్శనికత | - డా॥. పి. విజయకుమార్ | 51 |
| 10. | రంగినేని సుబ్రహ్మణ్యం సాహిత్యం - పరిచయం | - కె. ఎల్లప్ప | 54 |
| 11. | నవలా రచయిత్రి - చలసాని వసుమతి | - గుమ్మడిదల మురళీకృష్ణ | 58 |
| 12. | రమణ మహర్షి ప్రబోధ సాహిత్యం - వ్యక్తిత్వ వికాసం | - పి. రామకృష్ణ | 61 |
| 13. | కన్నడ భాషలో భారతేతిహాసం | - డా॥. వి. పళని | 68 |
| 14. | నిషిద్ధాక్షరి - సామాజిక చైతన్యం | - ఉషారాణి పిల్లి | 75 |
| 15. | శ్రీ లోగిశ లక్ష్మీనాయుడు 'మహానది' కథలోని పర్యావరణ... | - శివయ్య రాజులపాటి | 78 |
| 16. | గ్రామీణ ప్రజల మానసిక ఉల్లాస క్రీడలు - విశ్లేషణ | - రామావత్ రజిత | 84 |
| 17. | 'శ్రీధర్ శతకం'లో చైతన్య స్పృహ | - తిరునగరి శరత్‌చంద్ర | 88 |
| 18. | ప్రాచీన సాహిత్యం - మానవతా విలువలు | - ఉల్లెంగ ముత్యం | 91 |
| 19. | "వ్యాపార మృగం" కథల సంపుటి - ప్రపంచీకరణ - సామాజికావిష్కరణ | - డా॥. వి. శాంతిలక్ష్మి | 95 |
| 20. | తెలుగు భాషను విస్మరిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వాలు | - వై. శివకుమార్ | 100 |
| 21. | ఎరుకల పుట్టుక - జీవన విధానం | - ఎన్. రాజేష్ కుమార్ రెడ్డి | 103 |
| 22. | సమ్మక్కా - సారక్కా జాతర - విశిష్టత | - డా॥. పెండ్యాల లావణ్య & - డా॥. బూసి వెంకటస్వామి | 114 |
| 23. | ఆచార్య యస్వీ జోగారావు సాహితీ జీవితం | - ఆచార్య వెలమల సిమ్మన్న | 119 |
| 24. | దిగంబర కవితోద్యమం - నేపథ్యం | - డి. ప్రవీణ్ కుమార్ | 123 |
| 25. | పోతన భాగవత దశమస్కంధంలో దశావతారాల ప్రస్తావన | - డా॥. అల్లు గణేష్ | 125 |
| 26. | వేదాంగాలు - విషయ వివేచన | - డా॥. డి. ఉదయకుమారి | 129 |
| 27. | "ఈ కోతి ఈ డ్రామాకు పనికొస్తుందా?" చూద్దాం రండి | - డా॥. గుండ్లూరు వెంకట రమణ | 135 |
| 28. | మాతృదేవో భవ | - డా॥. దేవినేని జ్యోతి | 137 |
| 29. | రాయలసీమ రచయిత్రుల జీవన నేపథ్యం | - కోడూరు జయప్రకాష్ | 140 |
| 30. | ప్రాచీన పద్యం - స్త్రీ పాత్ర చిత్రణ | - జక్కె పద్మ | 145 |

# సినారె సాహిత్యం - మానవీయ దృష్టికోణం

- డా॥. జరుపుల రమేష్, హెడ్ & అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ, ఎస్.ఆర్. & బి.జి.యన్.ఆర్. ప్రభుత్వ, ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి), ఖమ్మం.

వేయ్యేళ్ళ తెలుగు సాహిత్యం అనేకానేక మంది కవులను, రచయితలను, రచయిత్రులను తయారు చేసింది. తెలుగు నేల సువర్ణ నేలగా ఖ్యాతిని గడిచింది. ఎందరో మహానీయులు ఈ తెలుగు నేల కోసం కృషి చేసారు. సాహితి సంపదను మన తెలుగు జాతికి అందిచారు. అందని వారికి అందేటట్లు చేసారు. అటువంటి నేలలో పుట్టిన మహానీయుడు డా. సి. నారాయణ రెడ్డి (1931 - 2017). ఆచార్య సి.నారాయణ రెడ్డి గారు ఒక అధ్యాపకుడిగానే కాకుండా, ఆచార్యుడిగానే కాకుండా, కవిగా, సినీ కవిగానే కాకుండా, రాజకీయపుటంచులను కూడా అందుకున్న విరాట్‌మూర్తి. సాహితీ లోకంలో ఒక పక్క సారస్వతం, మరోపక్క రాజకీయం రెండింటిని కూడా నిలిపినటువంటి సవ్యసాచి సినారె. సి. నారాయణ రెడ్డి రాసిన సాహితి సంపదను అనేక సంపుటాలుగా ప్రచురించడం జరిగింది. వాటిలో నాలుగోవ సంపుటిలో ఉన్న 'అక్షరాల గవాక్షాలు, మధ్య తరగతి మందహాసం, మరో హరివిల్లు' మూడు రచనల్లో మానవీయ దృష్టికోణాన్ని పరిశీలించడం ఈ వ్యాసం యొక్క ఉద్దేశం.

## మానవత వాదం :

ఆధునిక సాహిత్యంలో మానవత్వం అనేది ఒక ప్రక్రియ కాదు. ఒక రూపం మాత్రమే. అది సాహిత్యంతో పాటే అంతర్నిగూడమై ఉంటుంది. తెలుగులో ఆధునిక సాహిత్యం అంతా మానవ సాహిత్యమే. మానవుడే ప్రధాన కేంద్ర బిందువు. మానవుడు కేంద్ర బిందువులేని సాహిత్యం కూడా ఉంటుంది. 19వ, 20 శతాబ్ది నుండి వస్తున్న సాహిత్యం మనిషి మనిషిని చూడటానికి, మాట్లాడడానికి, గౌరవించడానికి, ఉన్నతిని కాంక్షించడానికి, సమాజ బాధ్యతను దిశానిర్దేశం చేయడానికి వచ్చిన, వస్తున్న సాహిత్యంగా పరిగణించవలసిన అవసరం ఉంది.

"ఆధునిక కాలంలో మానవతావాదం ముఖ్యంగా మనుష్యులందరూ సమానులేనని ఒక మనిషి వేరొక మనిషి పై పెత్తనం చేయటం అమానుషమనీ, ఒక మనిషి తన స్వార్థ ప్రయోజనాలను నెరవేర్చుకొనేందుకు సాటి మనుష్యులను పరికరాలుగా ఉపయోగించ కూడదనీ, ప్రతి మనిషి జీవన లక్ష్యం ఆనందంగా గడపడమే నన్న విషయాలను నొక్కి చెప్తుంది. అణచివేత పీడనలను నిరసిస్తుందని" నేతి అనంతరామశాస్త్రి అన్నారు.

మానవతావాదాన్ని ఆంగ్లంలో Humanism అంటారు. Humanism అనే పదాన్ని మొట్టమొదటి సారిగా ఆక్స్‌ఫర్డ్‌కి చెందిన F.C.S. షిల్లర్ సమకూర్చాడు. షిల్లర్ ప్రతిపాదించిన వ్యవహారికవాద రూపాంతరమే మానవతావాదంగా భావించబడింది.

వివిధ నిఘంటువులను పరిశీలిస్తే నిష్పవ character or quality being human, devotion to human interests" n" (The oxford English Dictionary)లో చెప్పడం జరిగింది.

గ్రీకు తత్త్వవేత్త ప్రొటాగరస్ "Man is measure of all things, of things that are that they are, and of things that are not they are not" అనే భావనను క్రీస్తుపూర్వం 5 వ శతాబ్దిలో వెలువరించారు. సోక్రటీస్ 'నిన్ను నీవు తెలుసుకో' అంటాడు. ప్లేటో 'మానవ జీవితం హేతువు ఆధారంగా సాగుతుందని పేర్కొంటాడు. గ్రీకు మానవతావాదుల వల్ల రోమన మానవతావాదుల ప్రభావితులయ్యారు. వీరిలో పేర్కొనదగినవారు సిసిరో, సెనెకా, మార్కస్, అరిలియస్ మొదలైనవారు.

"Iam a man, and nothing human is foreign to me" అని రోమన్ నాటక కర్త 'టెరెన్స్' చెప్పిన మాటలను

రోమన మానవతావాదులు తరుచుగా ఉపయోగించు కుంటారు. భారతీయ సమాజంలో ఈ విధానం తక్కువేమి కాదని నిరూ పించింది.

భారతీయ సమాజంలో మానవతావాదం ఉద్యమంగా గాక ధర్మ పరిరక్షణగా, నైతిక విలువల పరిరక్షణగా నిలస్తూ వచ్చింది. ఈ వాదం భారతీయ సంస్కృతిలో ధార్మిక ప్రాధాన్యాన్ని కలిగి ఉంది. భారతదేశం భిన్న సంస్కృతు లకు, మతాలకు ఆలవాలమైంది. ఈ భిన్నత్వంలోనే అంతర్లీనంగా ఏకత్వం కూడా గోచరిస్తుంది. భారతదేశంలో గల మతాల్లో కొన్ని ఇక్కడే ఉద్భవించగా మరికొన్ని ప్రచారం ద్వారా వాచ్చాయి. పాశ్చాత్య సమాజంలో మతం ముఖ్యంగా మధ్యయుగాల్లో ప్రాచుర్యంలోకి రాగా భారతీయ సమాజంలో ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాలన్నింటిలోను మత ప్రభావం విశేషంగా కని పిస్తుంది.

మానవతావాదాన్ని భారతీయ నేపథ్యంలో మతం నుండి విడదీసి చూడటం కష్టం. నిజానికి మతాలు, మత గ్రంథాలు, ప్రబోధాలు మానవతావాద సూత్రాలను రూప కల్పన చేసి విశిష్టతను పొందాయి. ''భారతీయుల మానవతా దృక్పథం పాశ్చాత్యుల దృక్పథాని కంటే వ్యతిరిక్తమైనది కాదు. కానీ మానవతావాద అనుశీలన లోనూ, అవగాహన పద్ధతులల్లోనూ భేదసాదృశ్యాలు లేకపోలేవు. ప్రాచ్య మానవతాదృక్పథం ఆధ్యాత్మిక భావంలో మేళవించి రూపుదిద్దుకొంది. ఆధ్యాత్మిక సాధన మానవతకు మార్గమని భారతీయ తత్త్వదర్శనం విశ్వ సిస్తుంది'' అని ఆచార్య జి. అరుణకుమారి గారు అభిపాయపడ్డారు.

## సినారె రచనలు - మానవతా దృష్టికోణం :

"Patriotism cannot be our final spititual shelter, my reguge is humanity. I will not buy glass for the price of diamonds, and i will never, allow patriotism to triumph over humanity as long as live"

(Ravindranath Tagore)

"The diversity of the phenomena of nature is so great, and the treasures hidden in the heavens so rich, precisely in order that the human mind shall never be lacking in fresh nourishment"

(Johannes Kepler)

దేశకాల పరిస్థితుల్లోని మార్పులను బట్టి మానవతా వాదం అనేక అవతారాలు ధరిస్తూ వచ్చింది. అయినా మానవాభ్యుదయమే దాని అంతిమ లక్ష్యం. ఈ కోణంలో డా. సి. నారాయణ రెడ్డి రాసిన 'అక్షరాల గవాక్షాలు, మధ్యతరగతి మందహాసం, మరో హరివిల్లు'లో ప్రతి ఫలించిన మానవత కోణాన్ని పరిశీలిద్దాం.

## అక్షరాల గవాక్షాలు :

మానవువని గూర్చి, మానవతావాదాన్ని గూర్చి సినారె ప్రవచించని కవితా సంకలనం ఒక్కటి కూడా లేదంటే అతిశయోక్తి కాదు. ప్రతి దానిలోనూ కొత్త కొత్త దృక్కోణంతో మనిషిని పరిశీలించి కవిత్వంగా మలిచాడాయన. 'నవ్వని పువ్వు నుండి మొదలు పెట్టి నా రణం మరణం పైనే' కవిత సంకలనం వరకు తనదైన శైలిలో తెలుగు సాహిత్యంలో ఒక చెరగని ముద్ర సినారెది.

'అక్షరాల గవాక్షాలు' కవిత సంకలనం డిశెంబర్ 1965లో వెలువడింది. ఇందులో మొత్తం 53 కవితలు ఉన్నాయి. 'మధ్యతరగతి మందహాసం' కవితా సంపుటి డిశెంబర్ 1968లో ప్రచురించడబడింది. ఈ కవితా సంపుటిని శ్రీ అల్లాడి పెంటయ్యకు అంకితం ఇవ్వడం జరిగింది. ఇందులో 40 కవితలు ఉన్నాయి. 'మరో హరివిల్లు' కవితా సంపుటి డిశెంబర్ 1969 లో సాహితీ ప్రపంచంలోకి వచ్చింది. ఇందులో 41 కవితుల ఉన్నాయి. ఈ మూడు కవిత సంపుటాలు డిశెంబర్ నెలలో ప్రచురణ కావడం యాదృచ్ఛికమైన సంఘటన.

'ఓమ్' అనే 'మానవగీతం'లో 'నిన్ను గూర్చి పాడు కొందు/ నన్ను గూర్చి పాడుకొందు/ నిన్ను నన్ను గన్న తల్లి / నేల గూర్చి పాడుకొందు/ నేల పైన మెరిసిన క / న్నీటి చుక్క లేరుకొందు/ ధూళిలోన విరిసిన హృద/ యాల

గాథ లేరుకొంద...అంటూనే 'సురలకన్న కరుణా త్ముడు / నరుడుగాక ఇంకెవ్వడు/ మందిర మెరుగని దేవుడు/ మనిషిగాక యింకెవ్వడు అని మనిషి అసలు స్వరూపాన్ని చిత్రించాడు.

జీవితంలో ప్రతి నిమిషం చాలా విలువైనది. కానీ మనిషి మాత్రం తన మనుగడ సాగించడానికి, అవసర మైతే తను ఏ స్థాయిలో నుండి వచ్చాడనే విషయాన్ని మరిచిపోయి జీవిస్తూంటాడు. తన జీవితమే శ్వాశత మనుకుంటాడు. సాటి మనిషిని, కన్న తల్లిని, నేలను మరిచిపోతుంటాడు. నిత్యం తప్పులను చేస్తున్న మనిషిలో నిజమైన మనిషి ఉంటాడని, మానవత్వం ఎలప్పుడే నిలువెత్తు ఉంటుందని, దేవుడి కంటే మనిషి మాత్రమే ఎక్కువ ప్రేమను చూపగలడని సినారె విశ్వసం.

'విషపానం' కవితలో 'నన్ను త్రాగనిండు విషము/ నా కదియే జీవరసము /ఎల్లరి కీ విషము మృత్యు / హేతు వనుట వెర్రిమాట/ గుండె గట్టిదూన కాల / కూట మమృతమైపోదా/ నా కెందుకు ముద్దగట్టి / నట్టి యీ పసిండిబ్రతుకు? / ప్రతిక్షణము దీపశిఖా/ ప్రతినిధిగా జీవింతును.. అంటూ మధ్యతరగతి జీవితాన్ని అద్దంలో చూపించాడు. చిరకాలం నుంచి సుఖాలకు మరిగి పర వశుడై ఉన్న ఒక అసామన్యజీవి ఒక్కమాటు త్రుళ్ళిపడి చేసుకున్న ఆత్మవిమర్శ ఈ కవితలో కనిపిస్తుంది. 'జాతస్య మరణం ధృవం' అన్నారు పెద్దలు. పుట్టిన మనిషికి మరణం తప్పదు. కానీ బతికున్న కాలంలోనే మధ్యతరగతి కుటుంబాన్ని చెందిన వ్యక్తులు చిన్న సమస్యకే ఆత్మ హత్యలు చేసుకునే ధోరణి నుండి బయటికి రావల్సిన అవసరాన్ని, మనవ జన్మ చాలా గొప్పదని, దాని కోసం గుండె గట్టిగా చేసుకోవల్సిన అవసరం ఉందని ప్రతీ కాత్మకంగా చెప్తూనే 'జీవనకేళి' కవితలో దానిని కొనసాగిస్తూ.. 'ఓహో ఈ బ్రతుకేమిటి / ఊహల వైకుంఠ పాళి / విద్యుత్ కౌముదిలో గో / పికలు లేని రాసకేళి' అని హెచ్చరించాడు.

'శరణ్యం' కవితలో 'కన్నీళ్లతో తడిసియున్న నా బ్రతు కార / వేయుటకు నీ కంటివెలుగే శరణ్యమ్ము' వెలుగులు లేని చీకటి బ్రతుకుల జీవితాన్ని స్పృశించాడు. 'కన్నీటి తెరలు' కవితలో ' కన్నీటి తెరలు నా / గళము కడ్డమునిల్వ / ఏమి పల్కుదును నే / నెటుల పల్కుదును? కన్నీటి జాలు నా కలములో చొరబడిన ఏమి వ్రాయుదును నే/ నెటుల వ్రాయుదును?/ నరము నరమున బాష్ప / ఝరము త్రుళ్ళింత లిడ/ ఏమి పయనింతు నే / నెటుల శయనింతు? / గుండెయే ఒక అశ్రు / భాండమై తొణకగా / ఏమి భావంతు నే / నెటుల జీవింతు?/' అంటూ బాధను వ్యక్తం చేశాడు.

వ్యక్తులు మూడు రకాలుగా ఉంటారు. 1. ప్రశ్నించే వాళ్ళు 2. ప్రశ్న వేయాలనుకునేవాళ్ళు 3. ప్రశ్న ఉంటుందని తెలియని వాళ్ళు. ఈ విధానంలోనే మనకు మనుష్యులు కనిపిస్తుంటారు. ఏదైనా సమస్య వచ్చినా సమాజాన్ని ప్రశ్నించే వర్గం వెంటనే స్పందిస్తుంది. మరి కొంతమంది మనుసులో అనుకుంటుంటారు, కానీ ప్రశ్న వేయలేరు. మరికొందరు ఆ విషయంలో ఒక ప్రశ్న ఉంటుందని తెలియని వాళ్ళు ఉంటారు. అవసరాన్ని బట్టి పై విధానంలో మార్పులు జరుగుతుంటాయి. పై కవితలో 'గుండెయే ఒక అశ్రు భాండమై తొణకగా' అనడంలో కింది తరగతి జీవితాలు, మధ్య తరగతి జీవన కోణాలు కనిపిస్తున్నాయి. ప్రజాస్వాయ్య భారతదేశంలో వ్యక్తులు, కవులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసుకోలేని సందర్భాలు ఉన్నాయని, అటువంటి పరిస్థితి ఉండ కూడదని ఈ కవిత ద్వారా తెలుస్తోంది. అందుకే 'కన్నీరే కావలెనా, పన్నీరే కావలెనా, కన్నీరే కావలెనని అన్నానొక నాడు' మనిషి నిత్యం బాధను కోరుకుంటునాడని తెలు స్తోంది. వారి జీవితాల్లో ఇటువంటి విషయాలు చాలా సాధారణీకం. అక్కడ నుండి మార్పు రావలసిన అవసరం ఉంది. 'అందం' కవితలో ' చావలేక బ్రతుకలేక / సాగలేక ఆగలేక / అటుమటించు జీవితాల / కందమేది? అర్థమేది?' అనుకుంటూ ముందుకు పోవడమే తప్ప గత్యతరం లేని పరిస్థితి.

'కాలం పిలుస్తున్నది' కవితలో ''కాలం కేలెత్తి పిలుస్తున్నది/ కంకాళం లేచి నడుస్తున్నది/ పొగచూరిన బ్రతుకులతో పొగిలిన నరజాతి ధరా / గగనాలకు వంతెన కడుతున్నది.... శ్రమశక్తికి విలువ పెరుగుతున్నది/ జన హృదయం బలం పుంజుకున్నది/ గిరిజనుడే పురజనుడై ధరాఛత్రమును తిప్పే తరుణారుణకాలం వస్తున్నది'' (పుట:57) అంటూ గిరిజనుడి హృదయాన్ని నూతన కోణంలో ఆవిష్కరింపజేశారు.

భారతదేశాన్ని అనేక మిత్ర దేశాలతో సత్సంబంధాలున్నాయి. 1959 సంవత్సరంలో అప్పటిదాకా మిత్రదేశం ఉంటూ వచ్చిన చైనా ఒకేసారి మన సరిహద్దుల పై దాడి చేసినప్పుడు సినారె స్పందిచిన తీరు అమోఘనీయమైనది. తెలియకుండానే ఆలోచించేలా చేశారు. 'ఎవడురా' కవితలో ''ఎవడురా నా తల్లి హిమగిరికిరీటమ్ము/ పై చేయిసాచ నుంకించె/ ఎవడురా నా పువ్వుటెడదలో నిప్పుర/ వ్వలు రాల్చగా సాహసించె....అంటూ పచ్చినెత్తుటి తోడ ప్రమిద వెల్గించుటకు / పట్టుబట్టిన వెర్రివాడా!/ పదిలపరచితి స్నేహభాండమ్ము నీ కొరకు/ అందుకో పాత చెలికాడా!'' (పుట:60,61) అంటూ శత్రువును సైతం మన హృదయంలోకే ఆహ్వానం పలికించడం చాలా అద్భుతమైనది. వ్యక్తి నుండి వ్యక్తుల వరకు, ప్రాంతం నుండి రాష్ట్రం వరకు, రాష్ట్రం నుండి దేశం వరకు, దేశం నుండి ప్రపంచం వరకు ఎవరైనా మానవత్వంతో మెలగ గలిగితే అనేక సమస్యలు ఆదిలోనే త్రుంచుకోపోతాయి అనే భావన సినారె సాహిత్యం చదివిన వారికి కలుగుతుంది. ఇంతకుముందే చెప్పినట్లుగా మనిషిని మానవత్వంతో వేరుగా చూడలేము. కానీ వారి ప్రదర్శించే తీరును బట్టి మానవత్వం అనేది ఏ స్థాయిలో ఉన్నదో తెలుస్తుంటుంది. అందుకే ''కోతియుగమా కాదు, రాతియుగమా కాదు / బ్రతుకు బ్రతుకెల్లి కష్రము వోలె వెచ్చింది/ పోయిన మహాత్మునికి పుట్టినిల్లిది సుమా!'' అంటూ భారతదేశం యొక్క గొప్పతనాన్ని, దేశం యొక్క ఔన్నత్యాన్ని చెప్తూనే ఏ యుగంలోనైనా భారతదేశం మానవత్వంలో ఇతర దేశాలకీ ఆదర్శంగానే నిలిచిందని ఈ కవిత ద్వారా తెలుస్తోంది. మహాత్ముడి ఆశయాలు ఉన్నత వరకు ఈ దేశంలో మానవత్వానికి తిరుగులేదని ''పలిగిలన అద్దమ్మువంటి/ వర్తమానమున స్వజాతి/ నిండుమొగము శతసహస్ర/ ఖండాలుగ కనిపించెను'' (పుట:77) నని దేశ గొప్పతనాన్ని చాటి చెప్పారు.

## మధ్యతరగతి మందహాసం :

సాహిత్యానికి సామాజిక దృక్పథం ఉండాలి, సాంస్కృతిక పుష్టి ఉండాలి, రమణీయత ఉండాలి, సంక్షిప్తత ఉండాలి, అప్పుడే కవిత్వం ప్రజల హృదయాల్లోకి చొచ్చుకోపోతుంది. పాఠకుల్లో చైతన్యం తీసుకోస్తుంది. అందుకే సినారె కవిత్వంలో ఒక మానవతా స్పర్శ, ఒక విజ్ఞత, ప్రాజ్ఞత గోచరిస్తాయి. ఆయన ఏ ప్రక్రియ తీసుకున్న అందులో ఈ మార్గం ఉంటుంది. సినారె మనిషిని చిత్రించడంలో, మనిషి భావాల్ని చిత్రించడంలో, మనిషిలో వున్న భావోద్వేగాలను చిత్రించడంలో, మనిషిలో వున్న ఘర్షణలను చిత్రించడంలో ఆరితేరినవాడు. మనిషిలో ఉన్న ఏ భావావేశాన్ని ఆయనదాచలేదు.

సినారె మధ్యతరగతి కుటుంబంలో పుట్టినకవి. అందుకే ఆ భావజాలం బాగా తెలుసు. 'మధ్యతరగతి మందహాసం' కవితా సంపుటిలో ఆ తరగతి స్వభావాన్ని చిత్రించారు. ఈ కవిత సంపుటిలోని కవితలన్ని 1965 నుండి 1968 మధ్యకాలంలో రాయబడినవే. ప్రపంచ వ్యాప్తంగా విప్లవాత్మకమైన మార్పులు వస్తున్న కాలమిది. భారతదేశంలో అందునా తెలుగు సాహిత్యంలో అభ్యుదయ సాహిత్యం సంక్షోభానికి గురై పునరుజ్జీవనం పొందుతున్న తరుణం. దిగంబర, చేతనావర్త కవులు దుసుకొస్తున్న సందర్భంలో ఈ కవితలను రాయడం విశేషం.

'పెరిగిపోతున్న ధరల్ని చూసి/ పెదవి విరవడం మానుకున్నాను/ కడివెడన్ని కలల్ని తాగేసి/ కడుపు నింపడం నేర్చుకున్నాను/ నవుతున్న జీవచ్ఛవానికి / రవ్వల హారంలా వున్నాను/ మధ్యతరగతి మనస్తత్వానికి / మాయని గాయంలా వున్నాను'' అని సినారె మధ్యతరగతి జీవితాన్ని,

ఊహాల్లో తేలియాడే జీవితాన్ని అద్దం పట్టారు. మధ్యతరగతి జీవితాలు అటు చావుకి, ఇటు బ్రతుకు మధ్య కొట్టుమిటాడుతుంటారు. హృదయంలో మాయని గాయంతోనే జీవాచ్ఛంగా, స్తబ్ధంగా పడి ఉన్న జీవితాన్ని తట్టిలేపడాన్ని, వారి హృదయంలో ఉన్న భావాల్ని వెలికి తీయడాన్ని ప్రయత్నించాడు. ఆ ఉద్దేశంతోనే మధ్యతరగతి జీవితాన్ని 'జీవాచ్ఛంగా' అనీ కవిత్వీకరించాడు.

'సన్నజాజీ పూలా బాలా' కవితలో 'సన్నజాజులు పలికే సన్నాయి పాటలు/ చిన్నకుర్రాడి కేం దెలుసు/సన్నజాజులు పరిచే వెన్నెలబాటలు/ అన్నార్తుడి కేందెలుసు?/ సన్నాజాజీ పూలామాలా/ మిన్నుల్లో ప్రతిధ్వనించింది ఆర్తగీతం/ తల్లీ కొడుకుల శవాల పైన / అల్లా కురిపించాడు అశ్రుజల పాతం'' ఆనే ఆర్తిని తనదైన గొంతుకతో వినిపించాడు. పూలను కొనడం ఒకరి వంతు అయితే, అమ్మడం ఇంకొకరి పరిస్థితి. పూలు అమ్మిన డబ్బుతో జీవితాలను బతికించుకోలేక మరణించిన తల్లి కొడుకుల శవాలతో వారి పేదరిక జీవితాన్ని చిత్రించారు.

'దీపం ముట్టిస్తున్నావా పాపా?/ పాపచ్ఛాయలు సోకని పాలవ్రేళ్ళతో/ దీపం ముట్టిస్తున్నావా పాపా?/ ముట్టించు నీవైనా ముట్టించు/ మట్టిదీపమైనా సరే మనసారా ముట్టించు/ మంచిని వెలిగించలేని భీరవులం మేము'' అంటూ చైతన్య స్ఫూర్తిని కలిగించాడు. దేశంలో చాలా మందికి జాతీయత తగ్గిపోతున్న తరుణంలో పేద గొంతుకతో ఈ భావాన్ని పలికించాడు.

'ఎక్కడికి పోతున్నాం మనం?' కవితలో అప్పటికి ప్రపంచీకరణ ప్రారంభమవ్వలేదు. దిగంబరం దశ నుండి బట్టలు వేసుకునే దశకు వచ్చిన ఈ లోకం మళ్ళీ ఎక్కడికీ పోతుందటూ ఆత్మవిమర్శ చేసుకునే సందర్భం వచ్చిందని, మంచితనాన్ని అందరికి చాటి చెప్పాలని, పేదవాడికి సహాయం పడాలనీ అటువంటి ప్రాంతంలో ప్రయణించవలసిని ఆవశ్యకత ఉందని ఈ సమాజాన్ని ప్రశ్నించాడు. ప్రశ్నలు రావడం సహజమే! కానీ ఆ ప్రశ్నలో సమాధానం వెతుకోవడం, దానిని కవిత్వీకరించడం కొందరికే మాత్రమే సాధ్యమౌతుందని చెప్పాలి. ''ఎక్కడికి పోతున్నాం మనం? / కోతియుగం నుంచి రాతియుగంలోకి దూకి/ రాతి యుగంలోంచి రాకెటుయుగంలోకి ఎగబ్రాకి/ మళ్ళీ వెనక్కి నడుస్తున్నామా' అన్నది కవి ప్రశ్న. కాలం మారింది, కాలంతో పాటు మనుషులు మారాలి, కానీ కాలం మారింది కానీ, మనిషి మారలేదు, మనిషిలోని ఆలోచన మారలేదు, అది మారవలసిన అవసరం ఉంటుంది. 'మంచులో దిగబడిన మంచితనం/ మంటలా ప్రజ్వలిస్తున్న రోజు/ ప్రమాణం చేయాలి ఇందరం/ పశుత్వానికి గోరీకడదమని' వ్యవస్థని, వ్యవస్థలో ఉన్న లోపాలని పాతి పెట్టించే రోజులు ఎంతో దూరం లేదని ఈ కవితలో తెలియజేశాడు.

'దండలోని దారం'లో 'జీవితం కటికచేదు/ ఆ మాత్రం నాకూ తెలియకపోదు/ చేదుపొరల నడిమి నిజాన్ని/ చేదుకుంటే దాహం ఉండబోదు/ రంగుల చూసి మురిసి పోవద్దు/ అంతరంగాన్ని తలపోసి మూర్ఛపోవద్దు/ బహిరంతరాలను కలిపికుట్టే / పరమాత్మ సంగతి మరిచి పోవద్దు' జీవిత విలువలను తెలియజేశాడు. ఎమర్సన్ అన్నట్టు 'జీవితంలో ఆలోచనలు ఉండాలి, ఆలోచనలను ఆచరణలో పెట్టాలి, ఆచరణలో పెట్టని ఆలోచన ఆలోచనే కాదు' అన్నట్లుగా ప్రకృతి రహస్యాలు ప్రకృతికే తెలియనట్టుగా, జీవిత రహస్యాలు జీవితానికే తెలియనట్టు రంగుల ప్రపంచాన్ని చూసి మూరిసిపోవద్దని, వాస్తవ జీవితంలో జీవించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందని తెలుస్తోంది.

'జీవితం! ఓ జీవితం'లో 'ఏం మనుషులు మీరు/ తేనెపూసిన కత్తులు/ పైకి పత్తివిత్తులు / లోపల విషపు తిత్తులు' మనిషిలో విభిన్న కోణాన్ని ఆవిష్కరింపజేస్తాడు. అందుకే 'జాగ్రత్త'లో 'మనిషిలోని రాక్షసతత్వం/ కొనఊపిరి విడుస్తున్నది/ అణుగోళమా జాగ్రత్త!' అంటూ నెలువెత్తు మనిషిని చూపించాడు. 'పువ్వు! ముల్లు'లో 'చీకట్లో నిల్చొని వెలుతుర్ని చూడు/ జీవితం విచ్చుకుంటుంది/ వెలుతుర్లో

నిల్చొని చీకటిని చూడు / విధి గుచ్చుకుంటుంది' ప్రకృతి వాస్తవాన్ని చెప్పాడు.

## మరో హరివిల్లు

ఇక మూడో కవిత సంపూటి మరోహరివిల్లు. ఈ కవిత సంపూటిలో కవితలు కూడా 1965 నుండి 1969 మధ్య కాలంలో రాసినవే. అభ్యుదయ కవి నిరంతర ప్రతిపక్ష కవి. అంతమాత్రాన నిరాశావాది కాదు. అభ్యుదయ కవి అసంతృప్తి సామాజిక పరమైనదే. ప్రతి రచనలో దానిని వ్యక్తం చేయడాన్ని ప్రయత్నిస్తాడు. ప్రపంచంలో మేథావు లందరూ కూడా తమ అసంతృప్తిని రచనల్లో వెలువరించిన వారే. ఇటువంటి ధోరణి అక్కడక్కడ సినారె రచనల్లో కనిపిస్తుంటుంది.

'మానవుడు' కవితలో ' విశ్వంభరలో మానవసృష్టి విచిత్రం/ పరిణామ క్రమంలో అతనిపాత్ర / అతి విచిత్రం/ అన్నిటిని తలదన్నినవాడు జీవుడు/ అతడే ఈ పృథ్వికి / ఒక రకంగా దేవుడు / అఖిల ఫలాలను అనుభ వించే/ మహానుభావుడు/ అజాండం లాగే/ అంతుపట్టని వాడు ఈ నరుడు/ ఆకృతిలో ప్రవరుడు/ అంతరంగంలో వానరుడు...అసంపూర్ణతకాదు అతని దు:ఖహేతువు/ అదే నిజానికి అభ్యుదయసేతువు/ ఏది పూర్ణత?/ ఏది న్యూనత/ ఎందుకీ వ్యర్థ మీమాంస?/ మానవతా మానస కాసారంలో/ అసంపూర్ణత ఔనేమో రాజహంస'' అని భారతదేశ చరిత్రను వింగడిచ్చారు.

వేల సంవత్సరాల నుండి ప్రపంచానికి అనేక విద్యా లను భారతదేశం నేర్పింది. అందరు ఈ దేశంలో పాతుకో పోయిన భిన్నత్వంలోని ఏకత్వాన్ని ఆచరించడానికి ప్రయత్నించిన వారే. కానీ వారు దానిని అనుసరించిన పద్ధతులు వేరు. ఒక్కప్పుడు భారతదేశం వజ్రాలతో, రత్నపు రాసులతో నిండి ఉండేదని చరిత్ర పుస్తకాలు తెలుపు తున్నాయి. కానీ మనిషి 'ఎవరీ మనిషి?/ రెండుకాళ్ళ మృగం/ శిశుత్వం పశుత్వం చెరిసగం/ ఎగబ్రాకితే దేవతల కంటె అనూనం/ దిగజారితే పశువుల కంటె హీనం/ మానవుని అంతరంగం/ విభిన్న శక్తుల రణరంగం' మనిషి లోని రకాలను ప్రతీకరించారు. మనిషి రెండు గుణాలను పోలి ఉంటాడు. 1. మానవత్వ గుణం 2. రాక్షస గుణం

మనిషిలో బుద్ధికి, హృదయానికి నిత్యం ఘర్షణ జరుగుతుంటుంది. తాను ఎప్పుడు ఇతరులకు చెడు చేయాలని పై వాటిలో ఒకటి ప్రయత్నిస్తే, మరొకటి నియంత్రిస్తుంది. అది సరైన పద్ధతి కాదు. మన దేశం పై దండయాత్ర చేసిన వారు, ఇతర దేశంలో ఆ పోలికలు ఉన్న వారు 'చెంఘిజ్ ఖాన్, తైమూర్, ముసోలినీ, హిట్లర్' వీరిలో రాక్షస గుణం ఎక్కువ పాళ్ళలో ఉండడం వాళ్ళ వారు జయాపజాయాలు సాధించారు. వీరందరు కూడా రెండో రకానికి చెందినవారు.

గాంధీ, క్రీస్తు, బుద్ధుడు, అశోకుడు వీరు హృదయం లోని వెలువడిన సంఘర్షణ నుండి మానవత గునం వెలువడి, దేశానికి ఆదర్శలు అయ్యారు. అందుకే 'మనిషే మనిషిని సాధిస్తాడు/ మనిషే మనిషిలోని/ అనురాగ మధువును ఆస్వాదిస్తాడు/ ఇది ముమ్మాటికీ తథ్యం/ పడ్డాసరే పొరపడ్డాసరే/ మనిషి మనిషి అనుబంధం నిత్యం/ మనిషి నశించినా/ నశించదు మానవత్వం' దీన్ని కోసం మనిషి ఒక శతాబ్ది పాటు కష్టపడతాడు. చివరికి అదే సాధించకూండానే మరణిస్తాడు. తన జీవితంలో మమతానురాగాలు, ప్రేమనుబంధాలు, ద్వేషాను రాగాలు తమవి కావని తెలిసిన, అవే తమవెంట రావని తెలిసిన వాటి కోసం కష్టపడతాడు. అవే తమ మరణంతోనే అంతమౌతాయి. మరణం తరువాత నిత్యం ఉండి పోయిది 'మనిషి నశించినా, నశించదు మానవత్వం' ఒక్కటే అనే నిజం తెలుసుకోలేకపోతున్నారు. అనుబంధం ఆత్మీయత అంతా ఒక బూటకం, ఆత్మ తృప్తికై మనుషులు ఆడుకునే ఒక వింత నాటకం.

'సంతృప్తుని సంగీతం'లో 'నేను నడుస్తున్నాను/ నిన్ను విడుస్తున్నాను/ నిట్టూర్పుల పంచాంగ విప్పితే/ నిలు వెత్తుగా జడుస్తున్నాను/ అందేకే నేను నడుస్తున్నాను/ అనుకున్న నగ్న సత్యాలకు/ అక్షరాకృతి కలిగిస్తున్నాను' ఒకరి ప్రావీణ్యం ఉంటే మరొకరు తట్టుకోలరు. నిజ

జీవితంలో అటువంటి లక్షణాలు మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కాలం తన పనిని తాను చేసుకుంటూ వెళ్ళిపోతుంది. ఎవరి కోసం నిలువదు. అదే జీవితం. మనం దానిని అపినా అది నిలువదు. కానీ మారాల్సిన అవసరం వస్తే ఆలోచనల్లో మార్పు రావాల్సిన అవసరం ఉంటుంది. అందేకే కవి నేను నడుస్తున్నాను అంటూనే 'క్షతి లేని సత్యం వైపు/ మృతి లేని స్వప్నం వైపు' తన పనిని తాను పూర్తి చేయించాడు.

'వెలుగును మింగిన చీకటి'లో 'జీవితం ఏం పసందుగా వుంది! చితికిన పసికందులా వుది' అంటూనే ఈ దేశంలో మానవత్వం కరువైపోతుందని మళ్ళీ బాపూ లాంటి వ్యక్తుల అవసరం ఉందని సూచించాడు. 'ఒకే ఒక్కటి'లో ' మంచు కొండలు పెరుగుతున్నవి/ మహీ రుహములు పెరుగుతున్నవి/ పెరుగలేనిది ఒకే ఒక్కటి/ పిరికి మానిసి జీవితం/కడలి తరగలు కదలుతున్నవి/ కాంతి నురుగులు కదలుతున్నవి/ కదలలేనది ఒకే ఒక్కటి కలుషమతి ఆలోచనం/ ఉక్కుతీగలు పాడుతున్నవి/ ఉత్త వెదురులు పాడుతున్నవి/ పాడలేనిది ఒకే ఒక్కటి/ పురుషబుద్ధి హృదంతరం'' అంటూ కవిత్వీకరించాడు.

'జీవనసత్యం'లో 'మృత్యువులోనే జీవిత / సత్యమున్న దని తెలిపెను' మనిషికి నిజం తెలిసెదే మరణంలోనే అంటూ ఒక జీవన సత్యాన్ని ఆవిష్కరింప జేశాడు. 'నాలో స్పందించిన ఆనంద తంత్రి ఒకటే కద! అనాటికి నేటికి నా అంతరంగ మొకటే కద! అని మానవుడు అభివృద్ధిని సాదిస్తూ వున్నాడే కాని మానవత్వాన్ని మరచిపోతూ వున్నడు అని హెచ్చరించారు. అందుకే ఆయన రాసిన కావ్యాల్లో ప్రత్యేకత మానవుడే దాని కేంద్రబిందువు. సృష్టిని ప్రతిసృష్టి చేయగలడు, చేస్తున్నాడని మనం నమ్ము తున్నాము. ఆ మానవుడ్ని పట్టించుకోకపోతే దానికి అర్థమే ఉండదు. ''ఆయన కావ్యాలన్నింటికీ ప్రధాన కావ్య నాయకుడు మానవుడు. కులం, మతం, ప్రాంతం, భాష, వర్ణం, వర్గం వంటి ఆచ్ఛాదనలు లేనటువంటి మానవుడు' అని ఆచార్య ఎస్వీ సత్యానారాయణ అభిప్రాయ పడ్డారు.

ఈ మూడు కవిత సంపుటిలో మూడు నాలుగు రకాలైన ధోరణిని ప్రదర్శించారు. ఒకటి స్మృతి మననంలో మనవాళ్ళు, రెండోది ప్రపంచ స్థాయి అంశాలు, మూడవది మనిషి తన స్థానం, నాలుగు కాలంతో కూడిన విలువలు. ఈ అంశాలను పరిశీలిస్తున్నడు ఒక్కొక్క కోణంలో ఒక్కొక విధంగా తనదైన శైలిలో ధైర్యంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన సందర్భం అమోఘ నీయమైనది. సినారె నిత్యం కొత్తదనాన్ని కోరుకున్నారు. తాను ఎప్పుడు ఉన్నదానిని తిరిగి రాయడానికి ప్రయత్నిం చలేదు. లేని అంశాలను, ఎవరు స్పృశించిన అంశాలనే మనసు లోతుల్లోకి వెళ్ళి రాయగలిగాడు. అందుకే అంతమంది మహానీయులున్న కాలంలో కూడా తన దంటూ ఒక బాణీని, మార్గాన్ని కొనసాగించాడంటే అదే తనకే దక్కిన గొప్ప గౌరవంగా భావించాల్సిన అవసరం ఉంది.

కె. శివారెడ్డి గారు అన్నట్లు ''ఆధునిక కాలంలో ప్రపంచమంతా పోరాటాలు జరుగుతున్న దశలో ఒక ప్రాంతంలో ఒక స్తబ్ధత ఉన్నా అంతర్గీనంగా పరోక్షంగా ఒక రచన మీద ఎలా ప్రతి ఫలిస్తుంది. ఈ జీవన తాత్త్వికతే అభ్యుదయ మానవతావాదం అన్నా ఒక సమైక్య దృష్టి అన్నా తర్వాత తర్వాత ఆయన రచించిన వచన కవితల్లోనూ, వచన కావ్యాల్లోనూ ప్రతిఫలించింది. ఒక బ్రాడ్ డెమోక్రటిక్ స్పిరిట్ అంతర్వాహినిగా వుందని'' (అక్షర బాటసారి సినారె. పుట:15) అని అన్నారు. ఆయన కవిత సంపుటాలకి పేట్టిన పేర్లు కూడా ఒక విధానాన్ని తెలుపుతున్నాయి. ఆయన రాసిన మూడు కవిత సంపు టాలు అర్ధ శతాబ్ది దాటిన ఇంకా వాటిలో కవి చిత్రించిన సామాజికాంశాలు వస్తువు నిత్యనూతనంగా ఉందంటే ఇంకా మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

''మానవతావాదం సామాన్య మానవునికి సార్వ భౌమత్వం ప్రసాదించింది. కుల మత భేదములను కూకటి వేళ్ళతో పెల్లగించుటకు ప్రయత్నించింది. మానవు

లందరికి సామ్యము, స్వామ్యము ఉండాలని ఎలుగెత్తి చాటినది. వ్యక్తి స్వేచ్ఛను బలపరిచినది. అంధ విశ్వాసములకు స్వస్తిచెప్పి విజ్ఞాన ఛక్షుస్సునందించినది. దీని ప్రాబల్యము వలన మానవుల మధ్యనున్న కృత్రిమ మైన కుడ్యములు ఎల్లలు చెదిరిపోయినవి'' అని డా. సి. నారాయణరెడ్డి అన్నారు.

మాహమ్మద్ దార్విన్ అన్నట్టు The truth is character in the poem, I always humamise the other, I will continue to humamise the enemy" (అక్షర బాటసారి సినారె. పుట:15) అన్న మాటలు డా. సి. నారాయణరెడ్డి గారికే వర్తిస్తాయి. 'తనయుల మెందరి మైనా/ తల్లినేల ఒక్కటే' అంటూ ప్రపంచమంతా సమతను చూస్తాడు. సమస్త నేలకు తల్లినేల ఒకటే అంటూ ప్రపంచ వర్ధిల్లాలి అని భావించాడు. సంభావమీ యుగే యుగే అన్నట్లు యూగానికి ఒకడు పూడతాడు. ఈ మాటలు సినారెకు అక్షరాల వర్తిస్తాయి.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. అక్షర బాటసారి సినారె. స్మృత్యంజలి. 2017: నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్. హైదరాబాదు.
2. అనంతరామశాస్త్రి, నేతి. 2006. ఆధునిక తెలుగు సాహిత్యం పై లౌకిక విలువల ప్రభావం. అరుణ పబ్లికేషన్స్: గుంటూరు.
3. అరుణకుమారి, జి. 1987. ఆధునిక తెలుగు కవిత్వలో మానవతావాదం విభిన్న ధోరణులు. హైదరాబాదు.
4. డా. సి.నారాయణ రెడ్డి సమగ్ర సాహిత్యం. నాలుగో సంపుటి:2000.విశ్వంభరా విజన్ పబ్లికేషన్స్: హైదరాబాదు.

★★★